ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343

సంపుటి 18 సంచిక 50 | విజయవాడ, ఆగస్టు 20 1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

123589



పంజాబ్‌లో ఫ్యూన్‌లకు కొత్త సౌకర్యాలు

చండీఘర్, ఆగస్టు 19—ఫ్యూన్లు, తదితర నాలుగవ తరగతి ఉద్యోగులకు ప్రతిఏటా పాదరక్షలు, ఉన్నిదుస్తులు సమకూర్చడానికి పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఎండాకాలం, శీతాకాలాలలో వీరికి ఇచ్చే "యూనిఫారమ్"ల బాక అదనంగా వీటిని ఇస్తారు. ఈ సంవత్సరం ఇందు నిమిత్తం ఇప్పటికప్పుడే 35 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

కనీసపు బోనస్‌పై కేంద్రం చేసిన నిర్ణయంపట్ల కార్మిక సంఘాలు, రాజకీయ నాయకుల హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— కార్మికులకు 8.33 శాతం బోనస్ చెల్లింపును పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కార్మిక నాయకులు, కార్మిక వర్గాలు రాజకీయ నాయకులు హర్షించారు.

ఐ. ఎన్. టి. యు. సి అధ్యక్షుడు శ్రీ వి. తగవలి తాము జరిపిన నిర్విరామ కృషి వలనంగానే 1972లో 8.33 శాతం బోనస్ చెల్లించాలన్న ఆర్డినెన్స్ వెలువడిందని పేర్కొన్నారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని హర్షిస్తున్నట్టు పశ్చిమ బెంగాల్ అధికార వ్రంట్‌కు చెందిన సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రమోద్‌దాస్ గుప్త పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి శ్రీకృష్ణపదఘోష్ తన హర్ష ప్రకటనలో, తాము ఈ కోర్కెను చిరకాలంగా కోరుతున్నామని తెలియజేశారు.

'కార్మికులకు నిజమైన మిత్రులెవరో తెలిసింది'

కేంద్ర ప్రభుత్వం బోనస్‌పై ప్రకటించిన నిర్ణయం వలన ఇప్పుడు కార్మికులకు నిజమైన మిత్రులెవరో స్పష్టంగా తెలిసిందని అఖిలభారత ఆహార కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అత్రిబోస్ అన్నారు.

కార్మికులకు కనీస బోనస్‌ను (8.33 శాతం) పునరుద్ధరిస్తూ జనతా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని బొంబాయిలో ప్రముఖ కార్మిక నాయకురాలు కుమారి మొనిబెన్ కారా హర్షించారు.

రైల్వే, తపాలా కార్మికులకు ఈ బోనస్‌నువర్తింపచేయడంకుదుకుఆమె విచారం వెలిబుచ్చారు.

రైల్వే కార్మికులకు బోనస్‌ను వర్తింపచేయకపోవడం అత్యంత అసంతృప్తికరమని. ఈ విషయం దృష్ట్యాదంపై రైల్వే ఉద్యోగులు పోరాటం సాగించగలరని జాతీయ రైల్వే ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కేశవ చౌహాన్ కులకర్ణి మద్రాసులో పేర్కొన్నారు.

రిజర్వు బ్యాంకి ఉద్యోగులను కూడా బోనస్ పరిధిలోకి తీసుకురావాలని అఖిలభారత రిజర్వు బ్యాంక్ ఉద్యోగుల సంఘం కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూ మద్రాసులో ఒక ప్రకటనను జారీ చేసింది.

శ్రీ ఇ. ఎం. ఎస్. హర్షం

బోనస్ విషయమై కేంద్రం చేసిన నిర్ణయంపట్ల మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం ఎస్. నంబూద్రిపాద్ నేడు తమ హర్షం వెలిబుచ్చారు.

ద్రవ్యవ లామజీ కార్మికుల చేతులలో ఎక్కువయితే దానివలన దేశంలో ద్రవ్యోల్బణ ప్రమాదం పెరుగుతుందన్న వాదంతో తమ పార్టీ ఏకీభవించటంలేదని ఆయన అన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుదలకు బ్లాక్ మార్కెట్‌దారులు ప్రధాన కారకులని ఆయన పేర్కొన్నారు.

శ్రీ జ్యోతిబసు

కలకత్తా, ఆగస్టు 18— పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఒక ప్రకటనలో బోనస్‌పై కేంద్రం చేసిన నిర్ణయం అత్యంత సరియైనదని హర్షం వ్యక్తం చేశారు

ఈ నిర్ణయం వలన దేశంలో మంచి పరిస్థితి ఏర్పడగలదని. కార్మికవర్గం దేశ శ్రేయస్సుకై శ్రమించగలదని తాము ఆశిస్తున్నట్టు శ్రీ జ్యోతిబసు పేర్కొన్నారు.

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి ఒక ప్రకటనలో కేంద్రం నిర్ణయం సముచితమైనదనీ పేర్కొంటూ, సంస్థల యజమానుల ఒత్తిడికి లొంగకుండా కేంద్రం ఈ నిర్ణయం చేసినందుకు ఆయన ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

పశ్చిమ బెంగాల్ పి. సి. సి. అధ్యక్షురాలు శ్రీమతి పూరబి ముఖర్జీ కలకత్తాలో విలేకరులతో ప్రసంగిస్తూ, కేంద్రం చేసిన నిర్ణయంవలన కార్మికులకు లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.

శ్రీ టి. ఎ. పాయ్

మణిపాల్, ఆగస్టు 19— మాజీమంత్రి, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ టి. ఎ. పాయ్ నే డిక్కడ విలేకరులతో ప్రసంగిస్తూ, కొన్ని కార్పొరేషన్లు, పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు బోనస్‌ను ప్రకటించడంచేత రైల్వేలు, తంతి-తపాలా శాఖల వంటి సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులు తమకు కూడా బోనస్ కావాలని తీవ్రమైన ఆందోళన జరిపే అవకాశం వున్నదని పేర్కొన్నారు.

సోషలిస్టు దేశాలలో ఒక కార్మికుడు, మరొక కార్మికుడి మధ్య తేడా వుండదని, అయితే ఇండియాలో పనికి సంబంధం లేకుండా అధిక వేతనాలు వచ్చేవారు చాలా మంది వున్నారని పేర్కొన్నారు.



న్యూఢిల్లీలో పారిశ్రామిక సంబంధాలను గురించిన గోష్ఠిలో ప్రారంభోపన్యాసం చేస్తున్న ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి

దేశానికి మరొక గాంధి ఆవశ్యకత

—మద్రాసులో రాష్ట్రపతి ఉద్ఘాటన

మద్రాసు, ఆగస్టు 19— స్వాతంత్ర్య పోరాటం కాలంలో మహాత్మాగాంధి దేశ ప్రజలలో ప్రవేశపెట్టిన నైతిక స్థయిర్యాన్ని తిరిగి నెలకొనేలా చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఉద్ఘాటించారు.

శ్రీ రెడ్డి మద్రాసు రాజభవన్‌లో నిన్న సాయంత్రం మహాత్మాగాంధి నిలువెత్తు చిత్రపటాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగిస్తూ, ఈనాడు గాంధీజీ పేరును రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జరుగుతున్నదని అన్నారు. ఆయన పేరును ఉచ్చరించడంతప్ప "ఆయన నీతిబోధనలను,ఆదర్శాలను మనం పాటిస్తున్నామా?" అని శ్రీ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

కనిపిస్తు మున్నటి సంవత్సరాల కాలంలో క్షీణించిపోయిన నైతిక స్థయిర్యాన్ని పునః ప్రతిష్ఠితం చేయడానికి దేశానికి ఈనాడు మరొక గాంధీజీ ఆవశ్యకత ఎంతైనా వున్నదని రాష్ట్రపతి అన్నారు.

దేశప్రజలలో నైతిక స్థయిర్యాన్ని తిరిగి నెలకొనేలా చేసి, దేశాన్ని ముందుకు నడిపించవలసిన అవసరం ఉన్నదని శ్రీ రెడ్డి అన్నారు. గాంధీజీ బోధనలు దేశాన్నుప్రభావితం చేయగలవని, ధార్మిక ఆర్థిక వైపుకు నడిపించగలవన్న ఆశాభావాన్ని రాష్ట్రపతి వ్యక్తంచేశారు.

స్వాతంత్ర్య పోరాటం కాలంలో జరిగిన

(మిగతా 4 వ పేజీలో)

వ్యవసాయ రంగంలో ఇతోధికంగా ఉపాధి కల్పనకు కార్యక్రమం

న్యూఢిల్లి, ఆగస్టు 19— ప్రస్తుత సంవత్సరంలో వ్యవసాయ రంగంలో త్వరితగతి-న ఇతోధికంగా ఉపాధికల్పనకు వీలుకల్పించడానికై ఎనిమిది కోట్ల రూపాయలు వ్యయముతో కార్యక్రమాన్ని కేంద్రం ప్రతిపాదించింది.

స్థానికంగా ఉపాధి కల్పించే ఈ పథకాన్ని తొలిదశలో దేశ వ్యాప్తంగా ఇరవై జిల్లాలలో అమలు జరపడానికి నిర్ణయించారు.

ఇక్కడ సమావేశమయిన జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు ఈ సమాచారమున్న వివరణ పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం అమలుజరుగుతున్న సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ, అనావృష్టికి ఎరుగుగురవుతున్న ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం కార్యకలాపాలను ఈసంవత్సరంలో విస్తృతపరచాలని కూడా నిర్ణయించినట్టు ఆ వివరణ పత్రంవల్ల తెలుస్తున్నది.

వ్యవసాయ రంగంలో ఇప్పుడు అధికంగా వున్న పనివారిని పారిశ్రామిక రంగంలో వెంటనే చేర్చుకోవడం సాధ్యపడదు కనుక, వారికి ప్రస్తుతం వ్యవసాయ రంగంలోనే ఉపాధి కల్పించాలని తలపెట్టినట్టు విదితమవుతున్నది

తార.

మకాలు, యూరియాలు, సూపర్ ఫాస్ఫేట్ మొదలయిన వాటి అభివృద్ధికి ఎంచాయతీ రాజ్ సంస్థలకు అవసరమయిన నిధులు ఆర్థికమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సమానంగా ఋణ సౌకర్యాలను కల్పించే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు వివరణ పత్రం పేర్కొంటున్నది.

డైనమైట్ కేసు ఉపసంహరణ చట్ట సమ్మతమేనా?

—ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 19— శ్రీ జార్జి ఫెర్నాండెజ్ పైన, ఇద్దరు జర్నలిస్టులతో సహా మరో 24 మందిపైన బరోడా డైనమైట్ కేసును ప్రాసిక్యూషన్ నుంచి ఉపసంహరించుకోవడానికి అనుమతిఇవ్వడాన్ని సవాలు చేస్తూ రెండు పిటిషన్‌లపై తన తీర్పును జారీ చేయడాన్ని ఢిల్లీ హైకోర్టు నిలుపివేసింది.

ఈ పిటిషన్లు వారిలో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజేంద్ర మిశ్రా, ఒకరు. శ్రీ జాల్‌కిషన్ [illegible]

ఈ వ్యవహారాన్ని శ్రీ ఎ.జి.కె. రెడ్డి, ఈయన డైనమైట్ కేసు ముద్దాయిలలో ఒకరు. ఈయన ఈ వ్యాజ్యాన్ని జూలై 31వ తేదీన దాఖలుచేశారు. అది బరోడా డైనమైట్ కేసు గురించి వివరిస్తున్నది. కలకత్తా వారపత్రిక "సండే" ఈ వ్యాజ్యాన్ని ప్రచురించింది.

రెండవ దరఖాస్తు కొన్ని అధికారపత్రాలను లేదా ప్రకటనలను సమర్పించాలని కోరుతున్నది. చట్టం ప్రకారం కేసును నడిపే బాధ్యత కలిగివున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈ కేసును ఉపసంహరించుకొనడానికి అనుమతికోరడం జరిగిందనే విషయాన్ని రుజువుపరచడానికి ఈ అధికారపత్రాలు అవసరమని రెండవ దరఖాస్తు వాదిస్తున్నది.

పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ రామ్ జఠ్మలానీ తన సమాధానమిస్తూ, ప్రజాశ్రేయస్సు దృష్ట్యాదారా జర్నలిస్టులు అనేవి కారణాలు కావని. ప్రజాశ్రేయస్సుకు దోహదంచేయగల, మార్పుచెందిన పరిస్థితులను సమర్థించగల వాస్తవ విషయాలు పరిణామ కారణాలౌతాయని. జనతా పార్టీ విజయాన్ని ప్రజాశ్రేయస్సుగా రాజకీయ సంబంధమైన మార్పును కొత్త పరిస్థితిగా పేర్కొని ఈకేసును ఉపసంహరించుకోవడం జరిగిందని తెలియజేశారు.

ఈ విధమైన వాదన క్రిమినల్ శాసనం వల్ల అవచారమని, చట్టబద్ధమైన పరిపాలనకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

ఆయన రాజస్థాన్ హైకోర్టు తీర్పును ఉదహరిస్తూ, కేసు ఉపసంహరణకు కారణాలను తెలుపవలసిందిగా కోరే హక్కు కోర్టుకు వుందని. అఫిడవిట్‌లో కారణాలు తప్పక పేర్కొనాలని. కాని ఈ విషయంలో ఆ విధంగా జరగలేదని ఆయన చెప్పారు.

న్యాయ నిర్వహణ జరగడం, జరిగేటట్టు చూడడం ప్రజాశ్రేయస్సు అవుతుందని. తమ న్యాయవరమైన హక్కులు భంగం కాకుండా చూచుకోవడంలో ప్రజలకుఆసక్తి వుండడం సహజమని ఆయన తెలిపారు.

1976 జూన్ 26 వ తేదీనాటి ప్రకటనలో ఈ కేసుకు సంబంధించి శ్రీ ఎస్. ఎన్. మాథుర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరిస్తున్నట్టు పేర్కొనడం జరగలేదని, పదవులు మాత్రమే ప్రకటితమైనవని, అందుచేత శ్రీ మాథుర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించినట్టుగా రుజువుపరచే అధికార ప్రకటనను కోర్టుకు సమర్పించాలని ఆయన కోరారు.

ప్రభుత్వం తరపున సొలిసిటర్-జనరల్ శ్రీ ఎస్.ఎన్. కేకర్ వాదిస్తూ, కోర్టు అనుమతితో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసును ఉపసంహరించుకోవడంలో తగు రక్షణలు కల్పించడమే 321 వ నిబంధన లక్ష్యమని తెలియజేశారు. ఆ నిబంధన ప్రకారం కేసు నడిపే వ్యక్తి అంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ అని అర్థమని ఆయన తెలియజేశారు.

యశ్‌పాల్‌కపూర్‌కూడా బెయిల్‌పై విడుదల

న్యూఢిల్లీ, ఆగస్టు—19కాంగ్రెసుపార్టి విడుదల కైంకర్యం కేసులో అరెస్టు చేసిన పార్లమెంటు సభ్యుడు యశ్‌పాల్ కపూర్‌కు బెయిల్ మంజూరు చేస్తూ నేడు స్పెషల్ జడ్జి శ్రీ ఓ. ఎస్ వాఘ్రా ఉత్తర్వు జారీ చేశారు.

దీనితో ఈకేసు సందర్భంగా నిర్బంధులైన మొత్తం పదిమంది బెయిల్ మీద విడుదలయ్యారు.

సి. బి. ఐ. సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎస్. సి. అంగ్రిష్ స్పెషల్ జడ్జి ముందు మాట్లాడుతూ, కపూర్‌ను ఇక కస్టడీలో వుంచవలసిన అవసరం లేదని చెప్పారు. ఆయన రిమాండు గడువు నేటితో పూర్తిఅయింది.

స్పెషల్ జడ్జి శ్రీ వాఘ్రా తర్వాత కపూర్‌ను బెయిల్‌మీద విడుదలచేయాలని ఉత్తర్వుచేశారు. పదిహేను రూపాయలవి రెండు ధరావతులను, దానిలో సమానమైన మొత్తానికి వ్యక్తిగతమైన హామీని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. షమీమ్ ముందు సమర్పించవలసిందిగా ఆయన ముద్దాయిని కోరారు.

కపూర్ విడుదలకు స్పెషల్‌జడ్జి మూడు షరతులు విధించారు. ఆర్. కె. ధావన్, ఇతర ముద్దాయిలకు బెయిల్ మంజూరు చేస్తూ విధించిన షరతులు కపూర్‌కు కూడా వర్తిస్తాయని ఆయన ప్రకటించారు.

దర్యాప్తుకు అవసరమైతే కపూర్ వ్యక్తిగతంగా దానికి హాజరవాలని, కేసుకు సంబంధించిన యథార్థాలు తెలిసిన వ్యక్తులు ఎవరినైనా ఆయన బెదరించడంగాని, భయపెట్టడంగాని జరగరాదని, కోర్టు నుంచి ముందుగా అనుమతి పొందకుండా ఆయన దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళరాదని స్పెషల్ జడ్జి ఆదేశించారు.

ఆ తర్వాత కపూర్‌ను శ్రీ షమీమ్ ముందు హాజరుపరచగా, తగు హామీలను స్వీకరించి, ఆయనను విడుదల చేయాలని ఆదేశించారు

కాగా, ఇదే కేసులో మరి ఇద్దరు వ్యక్తు[illegible]

బోనస్ పునరుద్ధరణను మొరార్జీ, పటేల్ వ్యతిరేకించారన్న వార్తపై ఫెర్నాండెజ్ ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 19— బోనస్ సమస్యపై కేంద్ర మంత్రివర్గ సమావేశంలో సుదీర్ఘ వాగ్వివాదం జరిగిందని. బోనస్ పునరుద్ధరణను ప్రధాని శ్రీమొరార్జీదేశాయ్, ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ వ్యతిరేకించారని నేడు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తను కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఖండించారు.

"ఆ వార్త పూర్తిగా అసత్యమని చెబితే మంత్రివర్గ రహస్యం వెల్లడించడం కాబోదు అది పూర్తిగా దురుద్దేశపూరితమైన వార్త" అని ఆయన అన్నారు.

"శ్రీమతి గాంధి నియంతృత్వం" కాలంలో కాంగ్రెసు ప్రభుత్వం చేసిన అన్యాయాలన్నిటిని సరిదిద్దడానికి జనతా పార్టీ వాగ్దానం చేసివున్నదని, దానిని అమలు జరపడం మంత్రివర్గం విద్యుక్త ధర్మమని ఆయన అన్నారు. కమ్యూనిస్టు పార్టీ లాలూచీతో శ్రీమతి గాంధి నియంతృత్వం చేసిన అన్యాయాలలో కార్మికులకు బోనస్‌నిరాకరణ ఒకటని, అందుచేత దానిని సరిదిద్దాలనే విషయంలో ఏ విధమైన అభిప్రాయ భేదాలు లేవని ఆయన అన్నారు.

"కాంగ్రెసు పార్టీకి చెందిన ఐ. ఎన్. టి. యు. సి., కమ్యూనిస్టుపార్టీ అనుబంధమైన ఎ. ఐ. టి. యు. సి. వేస్తున్న వెర్రివేషాలు నాకు వినోదం కలిగించడం లేదు. శ్రీమతి గాంధి నియంతృత్వాన్ని, దానిని బలపరిచిన పార్టీలను జనతాపార్టీ ఓడించి వుండకపోతే వారావేషాలు వేయగలిగి వుండేవారు కాదు. శ్రీమతి గాంధి నియంతృత్వం కొనసాగాలని ఐ.ఎన్.టి.యు.సి., ఎ.ఐ.టి.యు.సి. రెండూ కోరాయి. ఆ రెండు సంస్థల కపటత్వాన్ని, కుటిలత్వాన్ని కార్మికులు గుర్తించి వారి నాయకత్వాన్నేకాక, వారి ధోరణి నంతటిని నిరాకరించగలరని ఆశిస్తున్నారు.

జావాలో తీవ్ర భూకంపం

హాంకాంగ్, ఆగస్టు 19 — జావా తూర్పు ప్రాంతంలో నేడు తీవ్ర భూకంపం సంభవించినట్టు రాయల్ అబ్జర్వేటరీ ఇక్కడ ప్రకటించింది.

రిక్టర్ స్కేలుపై 7-7½ పాయింట్ల తీవ్రతగల ఈ భూకంపం నేడు మధ్యాహ్నం 11-48 గంటలకు సంభవించింది. దానికి కేంద్రం అత్యధిక జనసాంద్రతగల ప్రాంతం

నష్టం వివరాలు తెలియలేదు.

నిర్యాణము

శ్రీ వెలువోలు ఆనందరావుగారు

ది. 10-8-1977 బుధవారము స్వర్గస్తులైరి.

ది. 24—8—1977 బుధవారము అమృతలూరులో మా స్వగృహమునందు పెద్దకర్మ జరుపబడును.

ఇట్లు,

వి. వసంత పుష్పావతి (భార్య)

వెలువోలు వెంకట లక్ష్మీనారాయణ (కుమారుడు)
President, The Amarthalur Co. op. Rural Bank Ltd., Amarthalur.
వెలువోలు రంగారావు M.Sc. (కుమారుడు)
,, లక్ష్మీవరప్రసాద్ B.E. (,,)
,, బసవయ్య చౌదరి (,,)
గుళ్ళపల్లి హేమలతాదేవి (కుమార్తె)
కుడితిపూడి షణ్ముఖ గిరిజాంబ (,,)
చల్లా విజయలక్ష్మి (,,)
శ్రీ గుళ్ళపల్లి బసవ పూర్ణచంద్రరావు (అల్లుడు)
శ్రీ కుడితిపూడి శ్రీరామకృష్ణయ్య B. E. (,,)
మూపరింటెండింగ్ ఇంజనీరు (P.W.D.)
శ్రీ చల్లా నరసింహులు B.E. (,,)
(Manager ordinence Factory)
శ్రీ వెలువోలు సీతారామయ్య (సోదరుడు)
(అధ్యక్షుడు : భూమి అభివృద్ధి బ్యాంకి, తెనాలి)

మరియు మనుమలు మనుమరాండ్రు.

13-11-1943
10-8-1977

తెనాలి రాజుగారు.

లోకంతీరు

"భలే ఖచ్చితమైన మనిషి. మా వారికి బోనస్ ఎనౌన్స్ చేయగానే కనిపించమన్నాను, టపీమని వచ్చేశాడు :"

నింబ్‌కర్ హైబ్రిడ్-391

నాణ్యమైన ప్రత్తి విత్తనములు

అనేకమంది రైతులు నింబ్‌కర్ హైబ్రిడ్-391 మరియు నారి-74 ప్రత్తి హైబ్రిడ్ విత్తనాలు కొనుగోలు చేయుచున్నారు ఎందుకు ?

శ్రేష్ఠతలోను, దిగుబడిలోను వ్యత్యాసం మీరు చూడగలరు. ఇది అతితక్కువ కాలములో అత్యధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్

రకము పేరు	నింబ్‌కర్ హైబ్రిడ్ 391	H-4	నారి-74	వరలక్ష్మి	MCU - 5
ప్రత్తికాయ పరిమాణము	అతి పెద్దది	పెద్దది	మీడియం	మీడియం	మీడియం
ప్రత్తికాయ బరువు గ్రాములలో	7 నుంచి 8 గ్రాములు	6 నుంచి 7	4 నుండి 5	3 నుంచి 4	4 నుంచి 5
కాలపరిమితి దినములలో	140 నుంచి 160 దినములు	180 - 200	160 - 180	180 - 200	170 - 180
దిగుబడి క్వింటాళ్ళలో	14 నుంచి 16 క్వింటాళ్ళు	10-12	11-13	9-11	8-10
లింట్ శాతము	36 నుంచి 38	34-36	31-33	29-30	32-34
స్టేపిల్ పొడవు అంగుళములలో	1.18 అంగుళములు	1.16	1.35	1.30	1.20
స్పిన్నింగ్ శక్తి కౌంట్లలో	60—64	50-54	64-70	64-70	60-64

వెంటనే సంప్రతించండి :
నింబ్‌కర్ సీడ్స్ & అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ కం. ప్రై. లిమిటెడ్
కళ్యాణమండపం రోడ్డు, 10వ వార్డు, రాజాగారితోట, గుంటూరు-1. టెలిఫోను : 20209.

డిస్ట్రిబ్యూటర్లు : 1) అన్నపూర్ణ సీడ్స్, ఉన్నవ. 2) శ్రీ వీరవెంకట సత్యనారాయణ సీడ్స్, హెడ్ ఆఫీసు: అబ్బినేనిగుంటపాలెం, బ్రాంచి: చెంచుబజారు స్టేషన్‌రోడ్డు, గుంటూరు.

1. మెస్సర్సు సుధాలక్ష్మి ట్రేడర్సు, పర్చూరు. (మ. రామలింగయ్య) 2. శ్రీ వి. వీరయ్యచౌదరి (శ్రీ నివాస టింబర్ డిపో) పర్చూరు. 3. మెసర్సు లక్ష్మీ పెస్టిసైడ్సు, ఇంకొల్లు. 4. మెసర్సు సుధాని అండ్ కో. ఇంకొల్లు. 5. మెసర్సు భారత కాఫీ అండ్ జనరల్ స్టోర్సు, చిలకలూరిపేట. 6. మెస్సర్సు ప్రసాద్ ట్రేడర్సు చిలకలూరిపేట, 7. మెసర్సు వెంకటేశ్వర ఫర్టిలైజర్సు, చిలకలూరిపేట. 8. శ్రీ బాబు షెట్టి. పర్చూరు. 9. మెసర్సు చంద్రా ఎంటర్ ప్రైజెస్, గుంటూరు.

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

బోనస్‌పై నిర్ణయం

జనతా ప్రభుత్వంపై ఇటీవల దేశంలో కొన్ని వర్గాలలో కొంత అసంతృప్తి పెరుగుతున్నది. ఇప్పుడు కనీసపు బోనస్ చెల్లింపుపై జరిగిన నిర్ణయంతో కనీసం కార్మిక లోకంలోనైనా, జనతా ప్రభుత్వంపై అసంతృప్తి తొలగిపోతుంది.

బోనస్ విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానం ఇప్పటి కెన్నిసార్లు మారిందో చెప్పలేము. మొదట లాభనష్టాలతో ప్రమేయం లేకుండా నాలుగు శాతం బోనస్ చెల్లించాలన్నారు. దాన్ని ఆ తర్వాత 8.33 శాతానికి పెంచారు. ఆ తర్వాత–ఆత్యయిక స్థితి కాలంలో–కనీసపు బోనస్‌ను తిరిగి నాలుగు శాతానికి తగ్గించడమే కాక, ఉత్పాదక శక్తితో, లాభాలతో ముడిపెట్టారు. తర్వాత దాన్ని "అల్లోకబుల్ సర్‌ప్లస్"తో అనుసంధించారు.

మొదట కనీసపు బోనస్‌ను "వాయిదా పడిన జీతం"గా—డిఫర్డ్ వేజెస్‌గా—నిర్వచించారు. ఆ తర్వాత ఈ నిర్వచనాన్ని అర్థంలేనిదిగాను, అనర్థదాయకమైందిగాను అభివర్ణించారు. నష్టం వస్తున్న సంస్థలు బోనస్ ఇవ్వనవసరం లేదని, లాభాలలో వాటా పంచుకునే హక్కుమాత్రమే కార్మికులకు వున్నదని నిర్దేశించారు. మొత్తంపై బోనస్ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి "క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్" అన్నట్టుగా మారుతూ వచ్చింది.

ఇవన్నీ కాంగ్రెసు ప్రభుత్వ పుకాలంలో జరిగిన మార్పులు. దాని స్థానంలో జనతా ప్రభుత్వం అధికారానికి వచ్చినప్పటి నుంచి కనీసపు బోనస్‌ను నిర్బంధంగా చెల్లించే పద్ధతిని పునరుద్ధరించాలని దానిపై ఒత్తిడి జరుగుతూ వచ్చింది. కార్మికుల కోర్కెపట్ల సానుభూతిని ప్రకటించినప్పటికీ, తక్షణ నిర్ణయానికి రావడానికి మాత్రం ప్రభుత్వం తటపటాయించింది. ఇదుగో అదుగో అంటూ ఇప్పటి వరకు తన నిర్ణయాన్ని వాయిదా వేసింది.

ఇందుకు కారణం లేకపోలేదు. ధరల పెరుగుదలకు ద్రవ్యం చెలామణీ అధికం కావడమే కారణమని అప్పటిలో కాంగ్రెసు ప్రభుత్వం అభిప్రాయపడింది. ద్రవ్యం చెలామణీని అదుపుచేయడానికి నిర్బంధపు డిపాజిట్ పథకం వంటి పెక్కు చర్యలలో ఒకటిగా కనీసపు బోనస్‌ను తగ్గించింది, దాన్ని విధిగా చెల్లించనక్కరలేకుండా చేసింది.

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ సమస్య కొనసాగింది. ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యం చెలామణీ అధికం కావడం ఇందుకొక కారణం. ఈ పరిస్థితిలో బోనస్ చెల్లింపును నిర్బంధం చేస్తే ధరలు మరింత పెరిగే అవకాశం వున్నది. ఇప్పుడు 8.33 శాతం కనీసపు బోనస్‌ను పునరుద్ధరిస్తే అదనంగా ప్రజల చేతిలోకి 251 కోట్ల రూపాయల ధనం రాగలదట. నిర్బంధపు డిపాజిట్‌కు చెందిన రెండవ వాయిదాను కూడా చెల్లించడానికి నిర్ణయించినందున అదీ, ఇదీ కలిసి చాలా పెద్ద మొత్తమే విడుదల కాగలదు. ఇది ధరల పెరుగుదలకే దోహదం చేస్తుంది.

ఈ కారణాన్ని పురస్కరించుకునే కేంద్ర ప్రభుత్వం ఎన్నిపైపుల నుంచి ఎంతగా ఒత్తిడి వచ్చినా త్వరగా ఒక నిర్ణయానికి రాలేకపోయిందని అనుకోవచ్చు. చివరికి రాజకీయ కారణాలవల్లనే ఈ నిర్ణయానికి వచ్చినట్టు కూడా అనుకోవచ్చు. ముఖ్యంగా కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ప్రభుత్వాల నుంచి వచ్చిన ఒత్తిడి ఒక కారణం.

అయితే, ఇప్పటికి కూడా జనతా ప్రభుత్వానికి బోనస్ చెల్లింపుపట్ల కొన్ని సంకోచాలు లేకపోలేదు. కనుకనే బోనస్ ధనంలోను, నిర్బంధపు డిపాజిట్ ధనంలోను కొంతభాగాన్ని ప్రభుత్వం త్వరలో జారీ చేయనున్న నేషనల్ డెవలప్‌మెంట్ బాండ్లలో మదుపు పెట్టవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నది. మొత్తం జాతి శ్రేయస్సు దృష్ట్యా, ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టవలసిన అవసరందృష్ట్యా ఇది సముచిత సూచనే. కాని, పెరిగిన ధరలతో అవస్థపడుతున్న కార్మికులకు ఈ సూచన ఎంతవరకు రుచిస్తుందో చెప్పలేము. బోనస్ చెల్లింపును కోరడానికి ఒక కారణం అధిక ధరల బాధ. ధరలను తగ్గించడానికి ఇతర చర్యలను గైకొన్న తర్వాత ప్రభుత్వం ఇట్టి విజ్ఞప్తిని చేస్తే, అప్పుడు దాన్ని పాటించడానికి కార్మికులు మరింత సుముఖంగా వుండేవారేమో.

ఏమైనా, ప్రభుత్వం ఏ కారణాలను పురస్కరించుకుని బోనస్‌పై నిర్ణయం చేసినప్పటికి, కొంత ఆలస్యంగానే ఈ నిర్ణయానికి వచ్చినప్పటికి, దీన్ని మొత్తం కార్మికలోకం హృదయపూర్వకంగా హర్షించగలదనడంలో సందేహంలేదు. ఈ కిష్ట నిర్ణయానికి వచ్చినందుకు జనతాప్రభుత్వాన్ని అభినందించాలి.

ఒక ఏడాదిలో కాకతీయ విశ్వవిద్యాలయం ప్రగతి

(నిన్నటి సంచిక తరువాయి)

కాకతీయ యూనివర్శిటీలోని వివిధ విభాగాల సభ్యులు ఉన్నత స్థాయి గ్రంథాలు, జర్నల్స్ ప్రచురించడానికి ఆర్థిక సహాయాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం సమకూరుస్తున్నది. ఇంగ్లీష్ విభాగం నుంచి "కాకతీయ జర్నల్ ఆఫ్ ఇంగ్లీష్ స్టడీస్" తెలుగు విభాగం నుంచి "విమర్శిని" పరిశోధన జర్నల్స్ ప్రచురణ పూర్తయి విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ప్రఖ్యాత రచయిత ముల్క్‌రాజ్ ఆనంద్‌పై, ఆయన వివిధ రచనారీతులపై దేశ విదేశాలనుంచి ప్రఖ్యాత రచయితలు పంపిన వ్యాసాలతో ముల్క్‌రాజ్ ఆనంద్‌పై ప్రత్యేక సంచికగా ఇంగ్లీష్ విభాగంవారు రూపొందించగా కీర్తిశేషులు విశ్వనాథ సత్యనారాయణపై ప్రముఖ కవులు రచయితలు పంపిన వ్యాసాలతో ప్రత్యేక సంచికను తెలుగు విభాగంవారు రూపొందించారు. ఈ రెండు జర్నల్స్‌ను దేశంలోని ప్రముఖ విద్యావేత్తలచేత త్వరలో విడుదల చేయించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర నిబ్బంధి గురించి, వారి అవసరాల గురించి, భవన నిర్మాణాల కార్యక్రమం గురించి వివరాలను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌కు అందజేయడమేగాక, 1981 వరకు అంటే వచ్చే నాలుగు సంవత్సరాలలో, అప్పుడే నెలకొల్పబడియున్న విభాగాలను పటిష్టం చేయడం, కొత్త విభాగాలను ప్రారంభించడం, భవన నిర్మాణాలు, లైబ్రరీ సౌకర్యం, పరిశోధన కార్యక్రమాలు, సెంట్రల్ పరికరాల విభాగం మొదలైనవాటికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనలను యు. జి. సి కి అందజేశారు.

కాకతీయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న కళాశాలలలో రాజకీయ శాస్త్రం, చరిత్ర, ఉర్దూ, హిందీ, సంస్కృతం విషయాలలో బోధన జరుగుతున్నందువల్ల పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో కూడా వీటిని ప్రవేశపెట్టడానికి సహకారం అందజేయాలని విశ్వవిద్యాలయం యు. జి. సి.కి విజ్ఞప్తి చేసింది

మైక్రోవేవ్ విజిక్స్‌కు ప్రాముఖ్యత ఇస్తూ ఎం. ఎస్‌సి. టెక్, ఎలక్ట్రానిక్స్ కోర్సు, ఎర్త్ సైన్సెస్‌లో రెండు సంవత్సరాల కోర్సు, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం విద్యార్థులకు ఆఖరు సంవత్సరంలో రెండు సెమిస్టర్‌ల అడ్వాన్స్‌డ్ పిజియాలజీ కోర్సు, రెండు సెమిస్టర్‌ల అప్లయిడ్ బయాలజీ కోర్సులను ప్రారంభించాలని విశ్వవిద్యాలయం యు. జి. సి.కి విజ్ఞప్తి చేసింది.

పైన పేర్కొన్నవేకాక మరికొన్ని కోర్సులను ప్రారంభించడానికి కాకతీయ విశ్వవిద్యాలయానికి అదనపు నిబ్బంధి నియామకానికి, భవనాలనిర్మాణానికి, వస్తుసామగ్రి, గ్రంథాల కొనుగోలుకు అదనంగా వ్యయం చేయాల్సి వుంటుంది. పైన పేర్కొన్న కార్యక్రమాలను ప్రారంభించడం యు. జి. సి. అందజేసే ఆర్థిక సహాయంపై ఆధారపడి వుంటుంది అయితే వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో ఉన్నత విద్యావ్యాప్తికి దోహదం చేయడానికి యు జి సి. ఏ పాలవారీగా పై కోర్సులను వెంటవెంటనే ప్రవేశపెట్టాలని, కాకతీయ విశ్వవిద్యాలయానికి తగు ఆర్థిక సహకారం సమకూర్చాలని స్థానిక పౌరులు, మేధావులు భావిస్తున్నారు.

బి. ఫార్మసీ కోర్సు నిర్వహించడంలో అవసరమైన సౌకర్యాలను అందనా వేయాలని యూనివర్శిటీచే నియమించబడిన నిపుణుల బృందం సంతోషాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెండు రీడర్లు, మూడు లెక్చరర్ల పోస్టులను మంజూరు చేసింది. అయితే మిగతా అధ్యాపకుల నియామకం, భవన నిర్మాణం, పుస్తకాలు, వస్తుసామగ్రి కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని యు జి. సి. ఇవ్వాలని కోరుతూ ఎత్వవిద్యాలయం ప్రతిపాదనలు పంపింది. రాష్ట్రంలో ఒక్క విశాఖపట్నంలో తప్ప మరెక్కడా బి. ఫార్మసీ కోర్సు లేదు. బి. ఫార్మసీ కోర్సుకు అవసరమైన పూర్తి ఆర్థిక సహకారాన్ని యు.జి సి. అందించాలని స్థానిక ఎం.ఎల్.ఎలు, ఇతర ట్రేడ్ యూనియన్ నాయకులు, మేధావులూ అభిప్రాయపడుతున్నారు. వివిధ విభాగాలను గ్రూప్‌లుగా విభజించి స్కూల్స్‌గా మార్చాలని. అంటే "స్కూల్ ఆఫ్ సైన్స్", "స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్", "స్కూల్ ఆఫ్ కామర్స్-బిజినెస్ మేనేజ్‌మెంట్", "స్కూల్ ఆఫ్ లాంగ్వేజెస్"గా మార్చాలని, ప్రతి స్కూల్‌కు ఒక చైర్మన్‌ను నియమించి విభాగాల మధ్య సమన్వయం, క్రమశిక్షణను బోధన, పరిశోధన కార్యక్రమాల్లో అమలుపరచే బాధ్యతలు అప్పగించడమేగాక విద్యా విషయాలలో పూర్తి స్వాతంత్ర్యం ఆయా స్కూల్స్ చైర్మన్‌లకు ఇవ్వాలన్న అంశాన్ని ప్రస్తుతం విశ్వవిద్యాలయం ఆలోచిస్తున్నది. స్థానిక ఆయుర్వేద కళాశాల, టీచింగ్ ఆస్పత్రిని పటిష్టం చేయడానికి వీటికి అదనంగా కావలసిన సదుపాయాల గురించి పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని "ఆయుర్వేద బోర్డు, ఆఫ్ స్టడీస్"కు చెందిన ఇద్దరు ఎక్స్‌ఒఫిషియో మెంబర్లు ఆయుర్వేదంలో అత్యంత ప్రతిభావంతులైన నిపుణులను యూనివర్శిటీ కోరింది.

ఎం. బి. బి. ఎస్., ఎం డి., ఎం.ఎస్. కోర్సుల పరీక్షల నిర్వహణ విషయంలో సలహాలు ఇవ్వమని నిపుణులను కోరడం జరుగగా, వారు కాకతీయ వైద్యకళాశాలలో సదుపాయాలు చక్కగా వున్నాయని, అయితే టీచింగ్ ఆస్పత్రి అయిన మహాత్మా గాంధి స్మారక ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తర్వాత కాకతీయ వైద్యకళాశాల, ఎం జి. ఎం. టీచింగ్ ఆస్పత్రి నిర్వహణ గురించి పరిశీలించాలని ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని యూనివర్శిటీ నియమించింది. కాకతీయ వైద్యకళాశాల, టీచింగ్ ఆస్పత్రిలో పోస్టుగ్రాడ్యుయేట్. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు ప్రస్తుతం వున్న సదుపాయాలగురించి కమిటీ పరిశీలించడమేగాక అదనంగా పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించడానికి సమకూర్చవలసిన సదుపాయాల గురించి సమగ్ర నివేదిక త్వరలోనే అందజేస్తారు.

బోధన, పరిశోధనలో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అన్న హంగులలో కూడిన ప్రథమశ్రేణి ఉన్నత విద్యాపీఠంగా రూపొందించడానికి వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ వెంకటరామయ్య అహర్నిశలు కృషిచేస్తున్నారు. అయితే విశ్వవిద్యాలయం లక్ష్యాలను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం, యు. జి. సి. మరిన్ని నిధులు సమకూర్చి చేయూత నివ్వాల్సిన అవసరం ఎంతైనా వున్నది.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, వరంగల్లు

1977 ఆగస్టు 20 శనివారం	1977 ఆగస్టు 21 ఆదివారం
శ్రీ పింగళ నామ సంవత్సర శ్రావణ శు॥ షష్ఠి: రా॥ 8-51 చిత్ర: ఉ॥ 5-57 స్వాతి: తె॥ 4-31 వర్జ్యం: ఉ॥ 11-05 నుంచి 12-36 వరకు	శ్రీ పింగళ నామ సంవత్సర శ్రావణ శు॥ సప్తమి: సా॥ 6-10 విశాఖ: తె॥ 3-04 వర్జ్యం: ఉ॥ 9-48 నుంచి 11-09 వరకు

ఫిబ్రవరి 6 న చేసిన ప్రకటన ద్వారా శ్రీమతి గాంధిచే కోర్టు ధిక్కారం

అలహాబాద్ హైకోర్టులో శ్రీ ద్వివేది వాదన

అలహాబాద్, ఆగస్టు 19— కోర్టు ధిక్కార నేరం చేసినందుకు మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని శిక్షించవలసిందిగా కోరుతూ అలహాబాద్ హైకోర్టులో దరఖాస్తు దాఖలు చేసిన న్యాయవాది శ్రీ రాకేష్ ద్వివేది నిన్న అలహాబాద్ హైకోర్టులో వాదిస్తూ ఫిబ్రవరి ఆరవతేదీన విలేకరులతో ప్రసంగిస్తూ, శ్రీమతి ఇందిరా గాంధి చేసిన ప్రకటనను ఎవరైనా చదివితే ఆమె కోర్టుధిక్కార నేరం చేసినట్టు స్పష్టమౌతుందని పేర్కొన్నారు.

ఈ దరఖాస్తుపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తులు శ్రీ సి. ఎస్. పి. సింగ్ శ్రీ బి.ఎన్.సప్రులఎదుట ఆయన వాదిస్తూ తనపై దాఖలయిన ఎన్నికల దరఖాస్తుపై కోర్టుతీర్పు ఇవ్వకముందే ఆ తీర్పు ఏమిటో ప్రతివక్షనాయకులకు తెలుసునని శ్రీమతి గాంధి విలేకరులతో అన్నారని పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి ప్రకటనసుబట్టి ఆమెపై వచ్చిన ఎన్నిక దరఖాస్తుపై విచారణ జరిపిన న్యాయమూర్తి శ్రీ జగ్‌మోహన్ సిన్హా ప్రతిఎకెలలో కుమ్మక్కయినట్టుగానూ, హైకోర్టు ప్రతిష్టకు భంగకరంగాను వ్యవహరించారని వ్యాఖ్యానించడం ద్వారా శ్రీమతి గాంధి కోర్టు ధిక్కార నేరాన్ని చేశారని శ్రీ ద్వివేదీ పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి చేసిన ప్రకటన న్యాయమూర్తులపై దండెత్తడమే అవుతుందని శ్రీ ద్వివేది అనగా ఆ ప్రకటన న్యాయమూర్తులపై దండెత్తడమే అవుతుందని ఎలా చెబుతారు, అని న్యాయమూర్తులు అడిగారు.

ఆ ప్రకటన న్యాయమూర్తి శ్రీ సిన్హాపై దాడి వంటిదని. న్యాయమూర్తి శ్రీ సిన్హా న్యాయవ్యవస్థలో భాగమని శ్రీ ద్వివేది అన్నారు.

తమ (శ్రీద్వివేదీ) దరఖాస్తులో అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలను శ్రీమతి గాంధి యింతవరకు తిరస్కరిస్తూ కోర్టులో ఎటువంటి సమాధానం దాఖలు చేయలేదు కాబట్టి ఆమె ప్రకటన కోర్టు ధిక్కారంగా భావించాలని శ్రీ ద్వివేది అన్నారు.

హైకోర్టు తన ఎన్నికల దరఖాస్తుపై ఎటువంటి తీర్పు యిచ్చిన తరువాత ఆత్యయిక స్థితి విధింపు అనివార్యమని ఫిబ్రవరి ఆరవ తేదీన విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి అన్నారని శ్రీ ద్వివేది పేర్కొన్నారు.

శ్రీమతి గాంధి చేసిన ప్రకటనను ఫిబ్రవరి ఎనిమిదిన టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ప్రచురించింది. ఇటువంటి వ్యాఖ్యలు ప్రచురించినందుకు కోర్టునుంచి నోటీసులు జారీకాగా, ఆ పత్రిక సంపాదకుడు, ప్రచురణకర్త క్షమాపణ చెప్పుకొన్నారు.

శ్రీ ద్వివేది దరఖాస్తుపై సోమవారం విచారణ కొనసాగుతుంది.

బన్సీలాల్ అసిస్టెంట్ అరెస్టుకు ఆగస్టు 1న వారంట్ జారీ

చండీఘర్, ఆగస్టు 19— మాజీ రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్‌కు స్పెషల్ అసిస్టెంట్‌గా పనిచేసిన శ్రీఆర్. సి. మెహతాని అవినీతి నిరోధకచట్టంకింద వివాన పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుచేసి ఆయనను అరెస్టు చేయడానికి ఆగస్టు 1వ తేదీన హర్యానాపోలీసులు వారంట్లు తీసుకున్నారు.

పంజాబ్, హర్యానా హైకోర్టులో న్యాయమూర్తి హర్బన్స్‌లాల్ ఎదుట మెహతానీ దాఖలుచేసిన అరెస్టుకు ముందు జామీను మంజూరు దరఖాస్తుపై వాదిస్తూ హర్యానా అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ ఈ విషయాన్ని నిన్న తెలియజేశారు మెహతానీ అరెస్టు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారని అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ అన్నారు.

ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న అధికారులనుంచి మరికొంత సమాచారం అందవలసి వున్నదని అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ చెప్పినందున న్యాయమూర్తి కేసును ఈ రోజుకు వాయిదా వేశారు.

కొన్ని పత్రాలు దాఖలుచేయమని కర్నాటక ప్రభుత్వానికి గ్రోవర్ కమిషన్ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— కొన్ని పత్రాలను దాఖలుచేయవలసిందని నిన్న గ్రోవర్ కమిషన్ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది.

రాష్ట్ర ముఖ్యమంత్రిపైన, మరి కొంత మంది రాష్ట్ర మంత్రులపైన తాము తీసుకొచ్చిన అవినీతి, బంధుప్రీతి, పక్షపాతం, ప్రభుత్వాధికారం దుర్వినియోగం ఆరోపణలకు సంబంధించి ఆ పత్రాలు కావాలని కమిషన్‌కు పిటిషన్లు పెట్టినవారుకోరారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. గ్రోవర్‌ను కోరిన ప్రతినిధి వర్గంలో కర్ణాటక శాసనమండలి, శాసన సభలలో పరుసగా ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎస్.ఆర్ బొమ్మాయ్, శ్రీ హెచ్. డి. దేవగౌండ వున్నారు

కొన్ని నిర్దిష్ట ఆరోపణలకు సంబంధించి కమిషన్ తాత్కాలిక నివేదిక ఇవ్వాలని కోరుతూ తాము పెట్టిన దరఖాస్తును గురించి కూడా వారు ప్రస్తావించారు

ఆ దరఖాస్తుపై విచారణ సెప్టెంబరు ఏడవ తేదీన బెంగుళూరులో జరిగే విచారణ సమయంలో విచారణకు వస్తుందని కమిషన్ తెలియజేసింది.

అప్పటికి, ఆ పత్రాలను-తగిన పెట్టెలలో ఒరిజనల్ పత్రాలను, ఇతరవాటిలో ఫొటో కాపీలను దాఖలు చేయవలసిందని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

తమ ఆరోపణలకు మద్దతుగా కావలసిన పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం స్థాయిలో తెలుసుకోవడం చేయవచ్చునన్న అనుమానాలను గత సమావేశంలో కమిషన్‌కు వినతి పత్రం దాఖలుచేసినవారు తెలియచేశారు.

పత్రాలను దాఖలు చేయమని కోరిన దరఖాస్తు నేటి ఉదయం విచారణకు వచ్చినప్పుడు, కర్ణాటక ప్రభుత్వం న్యాయవాది శ్రీ కె. ఎస్. పుట్టస్వామి మాట్లాడుతూ, పత్రాలు దాఖలు చేయడానికి సాంకేతికపరమైన అభ్యంతరాలను తాము ఏమీ పెట్టబోనని ప్రకటించారు.

అయితే, అందుకు సంబంధించినకొన్ని పత్రాలు కర్ణాటక ప్రభుత్వం నియమించిన మీర్ ఇక్బాల్ హుసేన్ విచారణ సంఘముందు వున్నాయని ఆయన చెప్పారు.

అన్నిపత్రాలు ఇక్బాల్ హుసేన్ కమిషన్‌కు చేరలేదని శ్రీ బొమ్మాయ్ చెప్పగా, ఆ విషయాన్ని ఈ వారంలో పత్రికా గోష్ఠిలో న్యాయమూర్తి హుసేన్ చెప్పినట్టు శ్రీ దేవెగౌండ తెలియజేశారు.

దానిపై, ఇక్బాల్ హుసేన్ కమిషన్‌కు దాఖలుచేయని పత్రాల ఒరిజనల్స్‌ను, ఆ కమిషన్‌కు దాఖలు చేసిన పత్రాల ఫొటో కాపీలను దాఖలు చేయవలసిందని గ్రోవర్ కమిషన్ కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది

జన వాక్యం

'చూస్తాం, చేస్తాం అంటే సరిపోదు'

దేశాన్ని వెన్నుపోటు పొడిచే దేశద్రోహులైన స్మగ్లర్లు, బ్లాక్‌మార్కెటీర్లు, వారి గూండాలపై కఠినచర్యగా "మీనా"ని ప్రయోగించడంలో ప్రభుత్వం వెనుకాడనవసరం లేదు. ఎలాను అవకాశం దొరికిందికదా అని "నోర్తెరిచే లోపలతోసేస్తాం" అంటూ స్వైరవిహారంచేస్తూ, అమాయకులను బలిచేసేవి ప్రజాపెట్టుబడి ఉద్యోగి ఎదురుదెబ్బ తీస్తుందేమోనని, దోషులను శిక్షించడానికి చేయవలసిన్నదంతా

పెరిగే ఉల్పత్తులను మార్కెట్టుకు రానీకుండా అక్రమంగా నిల్వ చేస్తూ కృత్రిమ కరవును కలిగిస్తూ కుచేలులు కావాలనే ఆశతో వున్న సరకులను రెట్టింపు హెచ్చింపుతో ధరలను తారుమారు చేస్తూ ప్రభుత్వం దృష్టికి కూడా రానీయకుండా అక్రమదారులు లక్షలకు లక్షం ధనం ఆర్జిస్తుంటే నిజాయితీగా బ్రతికేవాడు ఎత్తిన పేసిన గొంగళి అక్కడే చివికి నిట్టు, చారెడాలని ఆదాయంతో, అధిక భరం భారంతో కరువు నిండీనిండక దిన పత్రికలలో అక్రమ వ్యాపారి టోపీ దీకి బలయి రోజు రోజుకు దిగజారిపోతున్నారు.

స్వాంత్ర్య భారతదేశంలో వున్నవాడు ఇంకా కూడబెట్టుకోవడం, లేనివాడు మరీ దిగజారిపోయే ఈ దోపిడీ వ్యవస్థ మారేది ఎప్పుడు? ఈ వ్యవస్థను మారుస్తాం అంటూ పాలక ప్రభుత్వం ఎంతోకాలం చెప్పింది. అయితే, ఈ మార్పు కేవలం కాగితాలకు, ప్రచారాలకే పరిమితమయింది కాని క్రియారూపం దాల్చలేదు. "ఏ పాలకులు వచ్చినా ఒకటే. మన ప్రదుకులు మారవు" అని నిరాశా నిస్పృహలతో కాలం వెళ్ళబుచ్చుతున్న ప్రజకు జనతా ప్రభుత్వం కొత్తగా ఏర్పడడం నీడనుచూసి బెదిరే చేలని అనిపిస్తుందని అనుకున్నారు ఏలో మార్పుకు తెస్తుందని ఎన్నో ఆశలు నిలుపుకున్న జనతా ప్రభుత్వంవారి "చూస్తాం, చేస్తాం" అంటూ వాగుతూ పుంతలను రొక్కుతూ, మీనమేషాలను లెక్కిస్తున్నది. తమ స్థిరత్వానికి శ్రమిస్తూ కాలం వెళ్ళబుచ్చడం నేటి చైతన్యప్రజా సహనాన్ని పరీక్షించినట్టవుతుంది. పేరు "చూసి, చేసే" లోపే అధికధరల అలలతో ప్రజాజీవనం స్తంభించి, రాజకీయ పార్టీలు, ప్రజాప్రభుత్వాలపై నమ్మకాలు సడలి పాలనా వ్యవస్థనే మార్చే ప్రమాదం వున్నది.

కొత్త ప్రభుత్వం ధరల విషయంలో కొన్ని కొత్త పద్ధతులను చేపట్టడం నేటి పరిస్థితులలో ఎంతో అవసరం వాత వ్యవస్థను మార్చవలసిందే కాని కఠినతతో చొరవగా వ్యవహరించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వీలవుతుంది. దానికి కొంత ధైర్యం, తెగువ అవసరం.

ప్రజల శ్రేయస్సుదృష్ట్యా ధరల అదుపుకు స్మగ్లర్లు, బ్లాక్‌మార్కెటీర్లపై ఎన్ని కఠిన చర్యలు అవసరమో అన్నీ తీసుకుంటూ ప్రజలమేలుకు పాటుపడి, ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసి, దేశానికి తిరుగులేని నాయకులై ప్రజాప్రభుత్వంలో నమ్మకాన్ని కలిగించవలెనని నేటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కట్టా సుబ్బారావు, చీరాల, ప్రకాశంజిల్లా

ఆస్థాన కవి

దాశరథి గారిని ఆస్థాన కవిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించినట్టు వచ్చిన వార్త చదివి చాలా ఆశ్చర్యపోయినవారిలో నేనొకణ్ణి. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి తర్వాత ఆ పదవిలో ఎవరినీ నియమించకపోవడం. మన ప్రభుత్వపు ఆలోచనల్లో మార్పుగా సంతోషించిన నేను ఈ వార్తలో అప్రమత్తుడ నయ్యాను.

రాచరిక వ్యవస్థలోనో, భూస్వామ్య వ్యవస్థలోనో ఈ ఆస్థాన విద్వాంసులు, ఆస్థాన కవుల నియామకం ఉంటుంది. మనది ప్రజాస్వామిక వ్యవస్థగా చెప్పుకొంటూ ఈ భూస్వామ్య వ్యవస్థ తాలూకు అవశేషాన్ని నెత్తిన పెట్టుకు పూజించడం హాస్యాస్పదంగా వుంటుంది.

నేటి కవి ప్రజలలో ఒకడుగా వుండి, ప్రజలలో చైతన్యం కలిగించడానికి పాటుపడాలి. అటువంటి కవులను ప్రభుత్వం తన ఆస్థాన కవిగా నియమించుకొనుటం, ఆ కవులు ఇందుకు లంగీకరించడం సమంజసంగా లేదు. ప్రభుత్వం ఈ విషయం పునరాలోచించగలదని కోరుతున్నాను.

ఎం. వేణుగోపాల్, అనంతపురం.

సత్తెనపల్లిలో చక్కెర పంపిణీ

సత్తెనపల్లిలో పంచదార కార్డులమీద గత రెండు సంవత్సరాలుగా మూడు, రెండు కిలోలవారికి కిలో, కిలో కార్డులకు అర కిలో సరఫరా చేస్తున్నారు. ఈ తగ్గింపుకు ఎవరు బాధ్యులు?

కొత్త కార్డులను ఇవ్వలేదు. 1973లో ఇచ్చిన కార్డులు చిరిగిపోయాయి.

తాలూకా జనాభా నాలుగు లక్షలకుపైగా వున్నది. పట్టణం మినహా 30 వేల జనాభా కలిగి వున్నది.

గ్రామాలలో ఇచ్చే పంచదార దుర్వినియోగం కాకుండా గ్రామంలో కూడ కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టాలి.

పట్టణంలోని అందరికి కొత్త కార్డులను ఇస్తూ కార్డుల మీద నమోదయి వున్న పంచదారను తగ్గించి ఇవ్వకుండా చూడవలెనని కోరుతున్నాను.

కూనాగు వెంకటశేషయ్య, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా

ఆస్పత్రిలో పోలీస్ కస్టడీలో వున్న రష్యన్ మృతి

హైదరాబాద్, ఆగస్టు 19— భారతదేశ పౌరత్వం పుచ్చుకున్న రష్యన్ జాతీయుడు ప్లస్కింగ్ స్వాట్రిఫ్ ఈ నెల 18వ తేదీన, శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించారు. అంతకు ముందు అనుమానాస్పద పరిస్థితులలో మరి ఇరువురితో పాటు ఆయనను కూడా శ్రీకాకుళం పోలీసులు బడేమియా వద్ద అరెస్టు చేశారు.

మృతునికి, అరెస్టయిన వారిలో ఒక వ్యక్తికి కొన్ని క్రిమినల్ కేసులలో సంబంధముంది. విశాఖపట్నం జుడిషియల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో విచారణ జరుగుతుంది. కాగా వీరు షరతులతో కూడినబెయిల్‌లో వున్నట్టు మొన్న ఇక్కడ విడుదలయిన అధికార పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన తర్వాత శ్రీకాకుళం జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వద్దకు ఈ నెల 18 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు రిమాండ్‌కు పంపినట్టు. మరుసటి రోజు అంటే 14 వ తేదీ ఉదయం ప్రవేశపెట్టవలసిందిగా మేజిస్ట్రేటు పోలీసులను ఆదేశించినట్టు ఆ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

సాయంత్రం ఏడున్నర గంటలకు స్వార్కోఫ్ గుండెపోటు వచ్చినట్టు నిర్ధారణచేయగా, ఆయనను శ్రీకాకుళం ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది. రాత్రి తొమ్మిదిన్నర గంటలకు ఆయన మరణించారు.

"శ్రీమతి గాంధిని అరెస్టు చేయాలి"

శ్రీ సంబూద్రిపాచ్ విజ్ఞప్తి

త్రివేంద్రం, ఆగస్టు 19— ప్రజలపట్ల నేరాలు చేసినందుకు, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేశారన్న ఆరోపణలపై మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని అరెస్టు చేసి, శిక్షించాలన్న ఏమ్ కోర్కెను మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ మొన్న పునరుద్

నాగార్జున యూనివర్శిటీ

పనికొరకు టెండరు

ప్రింటింగ్ పనికొరకు టెండర్లు తీసుకొనుటకు ఆఖరుతేదీ 25-8-77 మ॥ గం॥ 3-00 ల వరకు పొడిగించటమైనది.

రిజిస్ట్రార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రణాళికలు రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు

టెలిఫోను నంబరు : 10865.

సవరణ నోటీసు

నెం. 11422 / D2/76 తేది 12-8-77

టిట్ టెండరు నోటీసు నెంబరు 7/77-78 తేదీ 30-6-77 నకు సవరణ.

పైన ఉదహరించిన టెండరునోటీసులో కనబరచిన క్రింది పనికి టెండర్లు తీసుకొనబడు గడువు తేది 24 8-77 నుండి 15-9-77 తేదీకి పొడిగించడమైనది.

1. దర్శి-పొదిలి రోడ్డులో కి మీ 9/8-10 వద్ద మూసినదిపై వంతెనను కట్టుట.

టెండరు షెడ్యూలులు కొరకు దరఖాస్తులు తేదీ 2-9-77 సాయంత్రం 5-00 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయములో తీసుకొనబడును సదరు టెండరు షెడ్యూలులు తేదీ 6-9-77 నుండి 8-9-77 వరకు ఆఫీసు పనిచేయు కాలవరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును

షరా ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు

యస్. గోవిందస్వామి.

సూపరింటెండింగు ఇంజనీరు, ప్రణాళికలు రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు

వర్గీకృత ప్రకటనలు

ఇంటిపేరు మార్పు

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకా తిరుపతి టౌన్, తిరుపతి పోలీస్‌స్టేషన్, 94 డి. పైప్‌క్వార్టర్స్ వినాయకనగర్ వాస్తవ్యులు ఆయిన యమ వెంకటముని వయస్సు 48 సం॥లు, తండ్రి పేరు ముని వెంకటప్ప నే నేను నా ప్రస్తుతము పేరును తుమ్మా వెంకటముని గా మార్చుకొను చున్నానని ఇందుమూలముగా తెలియజేయడమైనది

తుమ్మా వెంకటముని

పేరు మార్పుకొరకు ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా, ఏలూరు తాలూకా టౌను-II టౌన్ పోలీస్‌స్టేషన్, ఏలూరు పట్టణంలోని రామచంద్రరావు పేట, రాగంటివారిపేట ఇంటి నెం. 28 A-5-50లో నివసిస్తున్న మరియుశ్రీయర్రోజు వీరప్రహ్లాద తండ్రి కుమారుడునైన 19½ వయస్సుగల ఎలమిలి మూర్తుల వెంకటభాస్కరం అను నేను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యవహారాలు (పాస్‌పార్టు-సి) శాఖ యొక్క 7-5-1977 జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 634 ప్రకారంగా నా ప్రస్తుతపు పేరును "యర్రోజు వెంకట భాస్కరం"గా మార్చుకొనుటకు నా ఆస్తులని ప్రజ లందరకు ఇందు మూలముగా తెలియజేయడమైనది

9-8-77 (సం) సి.పి. భాస్కరం ఏలూరు

కావలెను

డైరీఫారంలోని అభివృద్ధి కార్యక్రమాలలో మంచి ఆసక్తి, పొరవ కలవారికి మంచి ఉద్యోగావకాశములుకలిగి యున్నవి. ఈ సంస్థ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతముగా నిర్వర్తించుటకు సమర్థవంతమైన యువతీ యువకులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. మేనేజర్లు, ఫీల్డు సూపర్వైజర్లు, స్టోర్కీపర్లు, అటెండర్లుగా విద్యార్హతలనుబట్టి నిర్ణయం గైకొనబడును ఆసక్తి కలిగిన వారలు రెండు రూ॥2/-(రెండు రూపాయలు) మనియార్డరుచేసి నిర్ణీత ధరఖాస్తుఫారమును పొందవచ్చును

మేనేజింగ్ డైరెక్టర్,
ప్రోగ్రెసివ్ డైరీఫారం
రిజిష్టరు నెం 3794/77
1 వ లైను, నాయుడుపేట,
కారెంపాడు, గుంటూరు-522002.

కోర్టు నోటీసు

గుంటూరు సబ్ కోర్టులో
ఓ యస్ నెం 63/1977

ఇండియన్ బ్యాంక్ — వాది
ఎదిరి
జయభారత్ ట్రేడర్స్
అల్లూరి ఇందిరాదేవి
అల్లూరి రామకోటేశ్వరరావు
సూరపునేని రామారావు
ఎస్ సుబ్బారావు
—ప్రతివాదులు

ఇందుమూలకముగా పై నెంబరున 3.5 ప్రతివాదులకు తెలియచేయుట మేమ పై నెంబరు దావా మీకు నోటీసు క్రింది 29-8-1977 కు వాయిదా వేయబడి వాయిదారోజున మీరు ఉదగు 11-00 లకు కోర్టువారి ఎదుట మీకుగల ఆక్షేపణలు తెలియ పరచనైనను లేనిచో మీ పరోక్షమున నిర్ణయించబడును

లక్కరాజు వెంకట హనుమంతరావు
వాది అడ్వొకేటు

గ్రామీణ ప్రాంతాలలో డిపాజిట్ల సేకరణకు కొత్త పథకం

—స్టేట్ కోపరేటివ్ బ్యాంకిచే తయారీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 19 — రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో డిపాజిట్ల సమీకరణకు ఒక పథకాన్ని రూపొందించినట్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంకి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో పొదుపును ప్రోత్సహించవలసిన ఆవశ్యకత కలదని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లను పంపుతున్నామని, వారు గ్రామాలలో సంపన్నులను కలుసుకొని కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి శాఖలలో డిపాజిట్ చేయవలసిందిగా చెప్పగలరని శ్రీ మురళీధరరావు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి వద్ద 40 కోట్ల రూపాయల మేరకు డిపాజిట్లు కలవని, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల్ అన్నింటి దగ్గర 43 కోట్లరూపాయల మేరకు డిపాజిట్లు కలవని శ్రీ మురళీధరరావు చెప్పారు.

స్టేట్ కోపరేటివ్ బ్యాంకి కడచిన ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 74 కోట్లరూపాయలు, రబీ సీజన్‌లో 17 కోట్ల రూపాయలు అడ్వాన్సులు ఇచ్చిందని ఆయన వెల్లడించారు.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో నూరు కోట్లు, రబీ సీజన్‌లో 20 కోట్లు అడ్వాన్సు ఇవ్వాలని బ్యాంకి సంకల్పించినట్టు ఆయన తెలియజేశారు.

ఈ బ్యాంకి కడచిన ఏడాది సహకార చక్కెర ఫ్యాక్టరీలకు నాల్గుకోట్లు, చేనేత సహకార సంఘాలకు అయిదు కోట్లు, జాలరుల సహకార సంఘాలకు 40 లక్షలు అడ్వాన్సులుగా ఇచ్చిందని కూడా ఆయన చెప్పారు

ఈ బ్యాంకి వివిధ కార్యకలాపాలను చేపట్టాలని సంకల్పిస్తున్నదని, మత్స్య, పాడి, లఘు పరిశ్రమలకు సంబంధించిన పథకాలను రూపొందించడానికి నిపుణులతో కొన్ని విభాగాలను ఏర్పాటుచేయగలదని మేనేజింగ్ డైరెక్టర్ పేర్కొన్నారు.

సన్నకారురైతుల అభివృద్ధిసంస్థ తలపెట్టిన పథకాలకు ఆర్థికసహాయం అందజేయాలనికూడా బ్యాంకి నిర్ణయించినట్టు ఆయన తెలియజేశారు

మన రాష్ట్రంలో 5400 ప్రాథమిక సహకార సంఘాలు, 252 కోఆరేటివ్ సెంట్రల్ బ్యాంకి శాఖలు, 26 కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు, ఎనిమిది స్టేట్ కోపరేటివ్ బ్యాంకి శాఖలు కలవని శ్రీ మురళీధరరావు వివరించారు.

స్టేట్ కోపరేటివ్ బ్యాంకి విశాఖపట్నం, విజయవాడ, వరంగల్లు పట్టణాలలో ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు ఆయన వెల్లడించారు

ప్రస్తుతం స్టేట్ కోపరేటివ్ బ్యాంకికి హైదరాబాద్‌లో ఏడు శాఖలు, తిరుపతిలో ఒక రీజియనల్ బ్రాంచి కలవని, హైదరాబాద్‌లో త్వరలో మరి అయిదు శాఖలు ఏర్పాటుచేయగలమని ఆయనతెలియజేశారు.

బ్యాంకి ఉద్యోగుల సమ్మె

ఆంధ్రప్రదేశ్ అంతటా "కోపరేటివ్" బ్యాంకి ఉద్యోగులు చేస్తున్న సమ్మెగురించి విలేకరులు ప్రశ్నించగా, బ్యాంకి ఉద్యోగులకు, మేనేజిమెంటుకు విడివిడిగా సంస్థలు కలవని, ఈ సమ్మె గురించి వారు సంప్రతింపులు జరిపి పరిష్కరించగలరని శ్రీ మురళీధరరావు సమాధానం చెప్పారు,

ఈ పత్రికా గోష్ఠికి విజయనగరం కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి కార్యదర్శి శ్రీ ఎస్. రామరాజు కూడా హాజరైనారు



ఆగస్టు 16 వ తేదీన నెల్లూరుజిల్లా వాకాడులో రాష్ట్ర గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ శిశుసంక్షేమ మందిరంలోని అనాథ బాలబాలికలకు దుస్తులు పంచిపెడుతున్న దృశ్యం. శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి (ఎం. పి.)నికూడా చిత్రంలో చూడవచ్చు

నెల్లూరులో మహిళల మెడికల్ కాలేజి ఏర్పాటుకు తోడ్పాటు

—గవర్నర్ శ్రీమతిశారదా ముఖర్జీహామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 19— నెల్లూరులో స్త్రీల కోసం వైద్యకళాశాలను ప్రభుత్వం మంజూరుచేసేటట్టు తాను కృషిచేయగలనని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జి మొన్న ఇక్కడ హామీ నిచ్చారు.

సర్వోదయ కాలేజీ భవనాలకు శంకుస్థాపన చేసిన సందర్భంలో జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ, వైద్య కళాశాల స్థాపనకు తన శాయశక్తులా సహకరించగలనని అన్నారు. ఈ పథకాన్ని గురించి మరింతగా పరిశీలించడానికి హైదరాబాద్‌లో తనతో చర్చించవలసిందిగా ఆ సభకు అధ్యక్షత వహించిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ దశరథ రామిరెడ్డిని కోరారు.

సర్వోదయ కాలేజి గత అయిదు సంవత్సరాలలో సాధించిన పురోగతిని గవర్నర్ ప్రశంసించారు.

సర్వోదయ కాలేజీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ వాకాటి సంజీవచెట్టికి గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జి మొమెంటో బహూకరించగా, దేశానికి ముఖ్యంగా దళితవర్గాలకు గవర్నర్ చేసిన సేవలకు చిహ్నంగా ఆమెకు శ్రీ చెట్టి మొమెంటోను బహూకరించారు.

శ్రీమతి పైడా సుశీలమ్మ శ్రీ వాకాటి సంజీవచెట్టికి పర్సు బహూకరించారు. శ్రీమతి శారదా ముఖర్జీ సేవలను అసెంబ్లీ స్పీకర్ శ్రీ దశరథరామరెడ్డి కొనియాడారు. సర్వోదయ కాలేజికి గ్రాంటు ఇన్ ఎయిడ్ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రసంగం

మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రసంగిస్తూ, గత అయిదు సంవత్సరాలలో సర్వోదయ కాలేజి సాధించిన ప్రగతిని ప్రశంసించారు.

సభలో శ్రీయుతులు కె రోశయ్య(ఎం.ఎల్.సి.), జి.సి. కొండయ్య (జనతా పార్టీ నాయకుడు), రామచంద్రారెడ్డి (ఎం.ఎల్.సి) మాధవరావు (కాలేజి ప్రిన్సిపాల్) ప్రభృతులు ప్రసంగించారు.

నెల్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున గవర్నర్‌కు శ్రీ ఆనందకృష్ణ స్వాగత పత్రం సమర్పించారు.

దర్గమిట్ట హైస్కూల్ భవనానికి శంకుస్థాపన

దర్గమిట్టహైస్కూల్ భవనానికి శ్రీమతి శారదా ముఖర్జీ శంకుస్థాపన చేశారు. ఈ భవనానికి లక్ష రూపాయలు వ్యయమౌతుంది ఈ సందర్భంలో శ్రీమతి ముఖర్జీ భవన నిర్మాణానికి లక్ష రూపాయలు దానంచేసిన శ్రీ దొడ్ల చెంచురామారెడ్డిని అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ రేపాల దశరథరామిరెడ్డి ప్రసంగిస్తూ, తుపాను సహాయ నిధులను పునరావాస కేంద్రాలను నెలకొల్పడానికి వినియోగిస్తున్నందుకు జిల్లాకలెక్టర్‌ను కొనియాడారు.

సభ ప్రారంభంలో హైస్కూలు కమిటీ తరపున శ్రీ కె. పి. రెడ్డి గవర్నర్‌కు స్వాగత పత్రం సమర్పించారు సభలో శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి కూడా ప్రసంగించారు.

శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సేవలు

శ్రీమతి ముఖర్జీ ప్రశంస

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జి వాకాడులో "శిశు వేవామందిర్" అనే సంస్థకు మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఆమె ప్రసంగిస్తూ వాకాడు విద్య సంస్థల వ్యవస్థాపకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి సేవాతత్పరతను ప్రశంసించారు.

వాకాడు హాస్టల్స్ విద్యార్థులు వెయ్యిమందికి నెల్లూరు న్యాయవాది శ్రీ వి. వి. రమణ రెడ్డి విరాళంగా ఇచ్చిన దుస్తులను, శ్రీమతి శారదా ముఖర్జీ పంపిణీ చేశారు.

వాకాడు సంస్థలో తాను ఇప్పుడు చాలా తక్కువసేపు గడుపుతున్నానని, మరొక సారి రాగలనని గవర్నర్ చెప్పారు. విద్యార్థుల క్రమశిక్షణను ఆమె ప్రశంసించారు.

అంతకుముందు వార్డన్ మెంటు సభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి మాట్లాడుతూ, 40 సంవత్సరాలుగా శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి చేస్తున్న నిర్విరామకృషి ఫలితమే వాకాడు విద్యాసంస్థలని అన్నారు.

నర్సరీనుంచి కాలేజి విద్యవరకు చదివే విద్యార్థులు వాకాడు విద్యాసంస్థల హాస్టల్స్‌లో వున్నారని ఆయన వివరించారు.

భద్రాచలం

భద్రాచలం, ఆగస్టు 19—అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల అసోసియేషన్ విజ్ఞప్తిని పురస్కరించుకొని నిన్న ఉదయం 10-30 నుంచి 12-30 గంటల వరకు ఇక్కడ బ్యాంకి ఉద్యోగులందరు సమ్మె చేసి బ్యాంకులముందు ప్రదర్శనలు చేశారు.

సవతి పిల్లలను హత్యచేసిన స్త్రీ

అహమ్మదాబాదు, ఆగస్టు 19— తన సవతి కుమారులను ఇద్దరిని చంపిందన్న నేరానికి 30 ఏళ్ళ వయస్సుగల ఒక స్త్రీని పట్టణ పోలీసులు విన్న ఇక్కడ అరెస్టుచేశారు హత్య గావింపబడిన ఆ పిల్లల వయస్సులు అయిదు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు. అయిదు రోజుల తేడాతో ఆమె ఈ ఇద్దరు పిల్లలను చంపినట్టు ఆరోపించడం జరిగింది.

ఆమె భర్త తన మొదటి భార్య మరణించడంతో తొమ్మిది నెలల క్రిందటనే ఈమెను వివాహం చేసుకున్నట్టు పోలీసులు పేర్కొన్నారు

ఇద్దరు పిల్లలలో చిన్నవాడు కొద్దిగా జబ్బుపడి గత శుక్రవారం నాడు మరణించాడు. రెండవ పిల్లవాడు మొన్న మరణించాడు. ఇరుగు పొరుగువారు ఇందులో ఏదో మోసం ఉంటుందని సందేహించి పోలీసులకు తెలియజేశారు.

బెల్గాం యూనివర్శిటీకి చెందిన ఇద్దరు విద్యార్థులు పూవార్ బీచ్ వద్ద సముద్ర స్నానానికి వెళ్ళి ప్రవాహానికి కొట్టుకుని పోగా ఒకరు మరణించినట్టు, రెండవ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తరువేంద్రం వార్త.

కాంగ్రెసు నిధుల కేసులో సంజయ్ గాంధికి బెయిల్

న్యూఢిల్లీ, ఆగస్టు 19— యశ్‌పాల్ కపూర్‌ను, మరి తొమ్మిందుగురిని అరెస్టు చేసిన కేసు సందర్భంలో సంజయ్‌గాంధికి నేడు ఢిల్లీ హైకోర్టు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేసింది.

సంజయ్‌గాంధిని అరెస్టు చేస్తే, పదివేల రూపాయలకు వ్యక్తిగతమైన హామీ మీద, దానితో సమానమైన మొత్తానికి రెండు ధరావతుల మీద ఆయనను విడుదల చేయాలని జస్టిస్ శ్రీ వి.డి. మిశ్రా ఆదేశించారు.

సంజయ్ గాంధికి ఇచ్చిన యాంటిసిపేటరీ బెయిల్ కొన్ని షరతులతో కూడినదని, దర్యాప్తు నిమిత్తం ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఆయనపోలీసులకు అందుబాటులో వుండాలని, సాక్ష్యం చెప్పకుండా వుండడానికి ఆయన ఏరోషింగా లేదా ప్రత్యక్షంగా ఎవరినీ ప్రలోభపెట్టరాదని, కోర్టు అనుమతి లేకుండా దేశంవిడిచిపెట్టి వెళ్ళరాదని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మిశ్రా ఆదేశించారు

సంజయ్‌గాంధి తరపు న్యాయవాది శ్రీ కె. ఎల్. అరోరా తన కక్షిదారుడు సంబంధించిన అంశాన్ని తమ దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు కోర్టు ఇట్టి ఉత్తరువు జారీ చేసింది.

కాంగ్రెసు నిధులు కైంకర్యం కేసులో సమర్పించిన ఎఫ్. ఐ. ఆర్ లోని ఏడవ ప్యారాలో సంజయ్‌గాంధి గురించిన ప్రస్తావన వుందని శ్రీ అరోరా తెలియచేశారు.

ఈ కేసులోని ముద్దాయిలలో ఒకరైన కె. ఎల్. భాటియా యజమానిగా వున్న ఒక విద్యుత్ పరికరాల దుకాణాన్ని సంజయ్ గాంధితోసహా పాలక మురాక సన్నిహితులైన కొందరు వ్యక్తులు తమ రహస్య సమావేశాలకు వినియోగించుకునే వారని ఆ భాగం తెల్పుతున్నదని శ్రీ అరోరా సూచించారు.

ఈ కేసులో ముద్దాయిలుగా వదిమంది పేర్లతో కూడిన జాబితాను ప్రకటించిన తర్వాత మరికొందరు వ్యక్తులు కూడా వున్నారనే అర్థం స్ఫురించేటట్టు ఎఫ్. ఐ ఆర్ లో పేర్కొనడం కూడా జరిగిందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలోని పురపాలక సంఘాలకు ఎన్నికలు

—తక్షణమే జరపాలని రేట్‌పేయర్స్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 9 — రాష్ట్రంలోని మునిసిపాలిటీలకు, ముఖ్యంగా విజయవాడ మునిసిపాలిటీకి ఎన్నికలు జరిపించవలసిందిగా విజయవాడ రేట్ పేయర్స్ అసోసియేషన్ విజ్ఞప్తిచేసింది

వచ్చేనెలతో గడువు తిరిబోతున్న స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలాన్ని పొడిగించవలదని, ఎన్నికలు జరిపేముందు విజయవాడ మునిసిపాలిటీలో మూడేళ్ళకు పైబడి పనిచేస్తున్న అధికారులను బదిలీ చేయవలసిందని ప్రభుత్వానికి అసోసియేషన్ విజ్ఞప్తిచేసింది

విజయవాడ మునిసిపాలిటీకి 1969లో ఎన్నికలు జరిగాయి. 1971లో కౌన్సిల్‌ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. అప్పటి నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలనలో వుంది

ఇటీవల సమావేశమైన అసోసియేషన్ తీర్మానాలను అధ్యక్షుడు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు నేటి ఉదయం పత్రికలకు విడుదల చేస్తూ, స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనను ప్రభుత్వం వారికి ఇస్తున్న మద్దతును నిశితంగా విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో దేనికి ప్రాధాన్యం ఇవ్వాలనే విషయమై వారు పొరబడ్డారు చేశారని, పట్టణం అంతటికి సేవ సంఘ చేయవలసిన అవసరాన్ని వారు నిర్లక్ష్యంచేశారని శ్రీ చలపతిరావు విమర్శించారు.

ఇటీవల హైకోర్టు ఇచ్చిన స్టేదృష్ట్యా, పాత పన్ను-హెచ్చించిన పన్నులలో 50 శాతం మాత్రమే వసూలు చేయవలసిందని, హైకోర్టు ఉత్తర్వులను పాటించవలసిందని అసోసియేషన్ స్పెషల్ ఆఫీసర్‌కు విజ్ఞప్తి చేసినట్టు శ్రీ చలపతిరావు తెలిపారు

ఆస్తి పన్నుపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికను ప్రకటించాలని కోరుతూ, క్రింద నెల పురపాలక శాఖ మంత్రి ఉపసంఘం తరపున చేసిన ప్రకటనపట్ల అసోసియేషన్ నిరాశను వ్యక్తంచేసింది

బిల్ కలెక్టర్ల ఉద్యోగాలను రద్దుచేసి పన్నుల వసూలు కేంద్రాలను ప్రారంభించాలని, ఉచిత వైద్యశాలలను మూసివేయరాదని, 1949లో ప్రారంభించి, ఆ తర్వాత నిలిపివేసిన సంచార వైద్యశాలలను తిరిగి ప్రారంభించాలని, మురికివాడల ప్రజలకు మందులు అందజేయాలని ఒక తీర్మానంలో అసోసియేషన్ కోరింది

పట్టణంలో కొన్నిచోట్ల యూరినల్స్ ఏర్పాటు చేసినందుకు హర్షం వ్యక్తంచేస్తూ, వాటిని వినియోగించుకుని పట్టణ వారి శుద్ధాన్ని కాపాడవలసిందిగా ప్రజలకు అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. తుమ్మలపల్లి ఆడిటోరియం పని ప్రారంభించినందుకు కూడా హర్షం తెలిపింది.

స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనపై వ్యక్తపరుచుకున్నతాదికార సంఘాన్ని వేయగలమని డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావుకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలుచేయవలసిందిగా ముఖ్యమంత్రిని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్‌లో జనతా సర్వీస్ సొసైటీ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19 — నిత్య జీవితావసర వస్తువులైన ఆహారం, వస్త్రం వంటివి వినిమయదారులకు సరసమైన ధరలకు అందించడమే కాకుండా సరిఖర్చు, గృహ నిర్వహణ పొదుపులకు ఉద్బోధించడం, వయోజన విద్యావ్యాప్తి చేయడం మొదలైన సామాజిక ప్రయోజనాలను సమకూర్చడానికి జనతాపార్టీ నాయకుడు, శాసనసమితి సభ్యుడు శ్రీ వి. వి. రాఘవాచారి అధ్యక్షతన ఏర్పడిన "జనతా సర్వీసు సొసైటీ కి మార్కెటింగ్, హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ ప్రారంభోత్సవంచేశారు.

ఈ సొసైటి నారాయణగుడా దీపక్ మహల్ సమీపంలో వున్నది.

సొసైటీ తొలి కార్యక్రమంగా ఆహార పదార్థాలను పాకెట్లలో పెట్టి వంపిణీ చేయడానికి కార్మిక మంత్రి శ్రీ అంజయ్య ప్రారంభోత్సవం చేశారు.

మాచర్ల రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, ఆగస్టు 19 — గుంటూరు జిల్లా మాచర్ల రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఇటీవల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ ఆడిటోరియంలో డాక్టరు ఎన్. రంగాచారి అధ్యక్షతన జరిగింది.

తదుపరి క్లబ్ నూతన అధ్యక్షులు శ్రీజె. ఎస్. ఎన్ మూర్తి అధ్యక్షత వహించారు.

సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టరు బి. అగ్నర్‌సాహెబ్ రోటరీ ఆశయాలను వివరించారు

గవర్నర్ గ్రూప్ ప్రతినిధి శ్రీ ఎస్. వీరాస్వామి నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు శ్రీ వి వి ఎల్. నరసింహారావు ప్రసంగించారు కార్యదర్శి శ్రీ ఎం. వి. ఎస్. ఎస్. ఆచార్యులు వార్షిక నివేదిక చదివారు, కార్యదర్శి శ్రీ ఎన్. పూర్ణచంద్రరావు అభినందనలు తెలిపారు.

నూతన కార్యవర్గం: అధ్యక్షులు శ్రీ జె ఎస్ ఎన్. ఎస్. మూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ కె. ప్రసన్నాంజనేయులు, కార్యదర్శి: శ్రీ ఎన్. పూర్ణచంద్రరావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎస్.వి. భాస్కరరావు, కోశాధికారి: శ్రీ జి. అప్పాజీరావు, సార్జంట్ ఎట్ ఆర్మ్స్: శ్రీ ఆర్. శేషగిరిరావు, డైరెక్టర్లు: సర్వశ్రీ కె ఎల్ ఎన్. భాస్కరరావు, ఎన్. రంగాచారి, వి ఆర్. మోహనరావు, ఎం. వి. ఎస్. ఎస్ ఆచార్యులు

పాలకొండలో బ్యాంకి సమ్మె

పాలకొండ, ఆగస్టు 19 — కేంద్ర బ్యాంకి సిబ్బంది సంఘం పిలుపు నందుకుని వారి కోర్కెల సాధనకు నిన్న ఇక్కడ రెండు గంటలపాటు ఆంధ్రబ్యాంకు సిబ్బంది సమ్మె చేశారు.

కేంద్ర సహకార బ్యాంకి సిబ్బంది నిన్నటినుంచి వారి కోర్కెల సాధనకు నిరవధికంగా సమ్మె ప్రారంభించింది

తిరుపతిలో

బొంబాయి ధరలు

బొంబాయి, ఆగస్టు 19—

బంగారం	619-00
వెండి	1166-00

మద్రాసు మార్కెట్ ధరలు

మద్రాసు, ఆగస్టు 19—

నువ్వుల నూనె క్వింటాలు	825,00
ఆముదం విడిగా క్వింటాలు	650,00
కొబ్బరినూనె టిన్ను 16.06కిలోలు	193,00
వేరుసెనగ పిండి రెడీ	196,00
వేరుసెనగ నూనె	905,00

ధాన్యం—బియ్యం

విజయవాడ, ఆగస్టు 19—

అక్కుళ్ళు ధాన్యం క్వింటాల్	94-00
మసూరి "	114-66
మసూరి బియ్యం	195-00
అక్కుళ్ళు "	162-00

అపరాలు

విజయవాడ, అగస్టు 19—

కందులు క్వింటాల్	281-00
మినుములు	300-00
పెసలు	201-00
సెనగలు	200-00

వేరుసెనగనూనె

విజయవాడ, ఆగస్టు 19—

విజయవాడ	1010-00
ఆదోని	10 0-00
అనంతపురం	980-00

బెల్లం

తాడేపల్లిగూడెం	ఒకటవ రకం	189-01
	రెండవ రకం	165-00
	మూడవ రకం	125-00
హిందూపురం	1వ రకం	200-00
	2వ రకం	130-00
	3వ రకం	99-00

మిర్చి

గుంటూరు	ఒకటవ రకం	695-00
	రెండవ రకం	600-00
విజయవాడ	ఒకటవ రకం	660-00
	రెండవ రకం	600-00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	800-00	850-00
వాలకొల్లు	741-00	800-00
రాజమండ్రి	625-00	750-00

ధనియాలు

గుంటూరు	600-00
విజయవాడ	650-00

పసుపుకొమ్ములు

కడప	637-00

వేరుశనగకాయలు

నంద్యాల	307-00
కడప	310-00
అనంతపురం	340-00

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-520010
Editor : Nanduri Ramamohana Rao

స్వాతంత్ర్యదినోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఆగస్టు 19— శ్రీకాకుళం పట్టణంలో అన్ని విద్యాసంస్థలలోను 30వ స్వాతంత్ర్య దినోత్సవాలను వైభవోపేతంగా జరుపుకున్నారు.

మున్సిపల్ హైస్కూల్ ప్లే గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.కె పచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయనకు అక్కడి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సిహెచ్. కోటేశ్వరరావు, ఇతర ఉద్యోగులు స్వాగతం పలికారు.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ శ్రీ పచారి ప్రసంగిస్తూ గ్రామీణ ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి పెక్కు ఆర్థిక సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించినట్టు చెప్పారు.

సన్నకారు రైతుల అభివృద్ధిసంస్థ ఇప్పటివరకు 72 వేలమంది సన్నకారు రైతులకు తోడ్పడే విధంగా 6.33 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని ఆయన అన్నారు.

అదేవిధంగా గిరిజనాభివృద్ధి సంస్థ 62 వేలమంది గిరిజనులకు ప్రయోజనం కలుగడానికి 389 వేల రూపాయలు ఖర్చు చేసినట్టుకూడా జిల్లా కలెక్టర్ వివరించారు.

జిల్లాలో వివిధ బ్యాంకులు వెనుకబడిన తరగతులకు చెందిన ఏడువేల మందికి ప్రయోజనం కల్పించే నిమిత్తం ఇప్పటి వరకు కోటి రూపాయలు ఖర్చుచేసినట్టు శ్రీ పచారి వివరించారు.

వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం, మహిళా ఆర్థికసంస్థ చేసిన సేవలను కూడా ఆయన తెలియజేశారు.

ప్రజల ఆర్థికాభివృద్ధికి తలపెట్టిన పెద్ద పథకాల అమలులో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్యయోధులకు తామ్రపత్రాల ప్రదానం

ఈ సందర్భంలో ఎనిమిదిమంది స్వాతంత్ర్యయోధులకు జిల్లా కలెక్టర్ తామ్రపత్రాలు ప్రదానం చేశారు.

రోగులకు పళ్ళు

ఆ తర్వాత జిల్లా కలెక్టర

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 21

విజయవాడ

ఉ॥ 6-55 జిల్లా సమాచార లేఖ, 7-15 విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు—పత్రికా జానపద గేయాలు, 7-30 అమరవాణి, కార్యక్రమం: 8-15 లలిత సంగీతం, 7-45 చిత్రకరంగిణి, 8-30 బొమ్మరిల్లు. మ॥ 12-00 ధర్మసందేహాలు, 12-40 కార్మికుల కార్యక్రమం, 1-30 రంగవల్లి—స్త్రీల కార్యక్రమం, 2-10 కె. వి. రెడ్డి: వయొలిన్, 3-00 సంక్షిప్త శబ్దచిత్రం సా॥ 5-30 బుర్రకథ—భజనావళి, 7-45 ఉ॥ 6-55 జిల్లా సమాచార లేఖ, 7-15 విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు—పత్రికా జానపద గేయాలు, 7-30 అమరవాణి, కార్యక్రమం: 8-15 లలిత సంగీతం, 9-30 వై. బాలాత్రిపురసుందరిచే కళాక్షేపం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-55 ఆదిలాబాద్ జిల్లా సమాచార లేఖ, 7-15 సంగీత సుధ—జి. ఎస్. బాల సుబ్రహ్మణ్యం గానం 7-30 అమరవాణి. 7-45 స్తుతిమాల, 9-30 నగరవాణి, 9-45 చిత్రసీమ, 12-00 వాద్య గోష్ఠితో గానం, 12-40 కార్మికుల కార్యక్రమం, 1-00 చిత్రసీమ, 2-10 బాలవినోదం, 3-00 సంక్షిప్త శబ్ద చిత్రం, సా॥ 5-30 లలిత సంగీతం. లీలానాథ్. 7-45 విజ్ఞాన,సాంకేతిక శాస్త్రాలు.పత్రికా కార్యక్రమం, 8-15 చిత్రసీమ, 8-45 నవద గేయాలు, 10-00 భక్తిసంగీతం.

హైదరాబాద్—బి

ఉ॥ 10-00 మూలిసీ రాజూర్‌కర్: గానం, మ॥ 1-45 వాద్య సంగీత్.

యువవాణి: ఉ॥ 7-10 కర్ణాటక సంగీతం-కె. విజయలక్ష్మి: గానం, 7-55 విజ్ఞాన జ్యోతి, చిత్రసీమ, 8-15 హిందూస్థానీ సంగీతం, 7—05 నాటిక, చిత్రసీమ. వారం వారం.

విశాఖపట్నం

ఉ॥ 7-15 జానపద గేయాలు, 7-30 అమరవాణి, 7-45 చిత్రలహరి, 9-05 షేక్ మదీనా: గానం, 12-00 మధుమంజరి. 1-10 మధురిమ, సా॥ 5_30 గిరిజనుల కార్యక్రమం, 7—45 విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు-పత్రికా కార్యక్రమం. 8-15 మనోరంజని, 10—00 పండిట్ డి వి.పలూస్కర్ హిందూస్థానీ సంగీతం.

కడప

ఉ॥ 7-15 చిత్రాంజలి, 7-45 స్తుతిమాల, 8-30 కర్ణాటక సంగీత సభ, 9-45 చిత్రమంజరి, మ॥ 11-45 చిత్రజగత్తు, సా॥ 5-30 లలిత సంగీతం: డి. కేశవులు 7-45 విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలు—పత్రికా కార్యక్రమం, 8—30 చిత్రసీమ.

మావో స్మారక మందిరం

పీకింగ్, ఆగస్టు 19— మావో సేటుంగ్ స్మారక భవన నిర్మాణం పూర్తయినది. నిర్మాణ కాలంలో చుట్టూ ఏర్పాటుచేసిన ఆచ్ఛాదనను తొలగించివేశారు. చైనీస్ సాంప్రదాయిక, ఆధునిక వాస్తు శిల్పరీతులను మేళవించి ఈ భవనం నిర్మించారు.

మాస్కోలో లెనిన్ సమాధి, హనోయిలో హోచిమిన్ సమాధి భవనాలకన్న పెద్దదైన ఈ సౌధాన్ని తెల్ల చలువరాళ్ళలో నిర్మించారు. భవనాన్ని శిల్పాలతో అలంకరించారు. భవనప్రాంగణంలో పూల మొక్కలు, తీగెలు నాటారు.

ఈ భవనం ప్రారంభోత్సవం మావో ప్రథమవర్ధంతి సందర్భంగా వచ్చే నెల 9వ తేదీనాడు జరుగుతుంది.

ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న చైనా కమ్యూనిస్టు పార్టీ 11వ మహాసభలో పాల్గొంటున్న ప్రజలు భవనాన్ని, లోలోతు సందర్శించవచ్చు

ద్వారంవద్ద "చైర్మన్ మావో సే టుంగ్" అనే బంగారం పూత పూసిన బోర్డు వున్నది. భవనంలో మ్యూజియం కూడా వున్నది.

ఉచిత నేత్ర చికిత్సా శిబిరం

రామచంద్రపురం, ఆగస్టు 19—ఈనెల 21, 22, 23 వ తేదీలలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రామచంద్రపురం రోటరీక్లబ్ వారు "ఉచిత నేత్ర చికిత్సా" శిబిరాన్ని నిర్వహిస్తారు

కాకినాడలోని జనరల్ ఆస్పత్రి ప్రముఖ వైద్యులు డాక్టరు రామకృష్ణారావు బృందం వారిచే నేత్ర పరీక్షలు, శస్త్ర చికిత్సలు ఉచితంగా జరుపుతారు. కళ్ళజోళ్ళను ఉచితంగా ఇస్తారు.

తూర్పుగోదావరి కలెక్టరు శ్రీ యు. బి. రామచంద్రరావు దీనిని ప్రారంభిస్తారు.

PHONE 62420

అందాలు...ఆనందాలు... కామధేనులో వున్నాయి!

శ్రావణమాసం వచ్చింది! శ్రావణగౌరిని పూజించండి!! కామధేనులు రాగండి! స్వర్ణరకాల వస్త్రాలు కొనండి!!

కామధేను
టెక్స్‌టైల్ కాంప్లెక్స్
మిఠాయిమండువ వారి ప్రత్యేక సోపానం!
జోషంగోరోడ్, గవర్నరుపేట.
విజయవాడ - 520002

ది మహాలక్ష్మీ గ్లాస్ వర్క్స్ ప్రైవేట్ లి.,
సనత్‌నగర్, హైదరాబాద్-18 అండ్ బొంబాయి-11

నాణ్యమైన గాజు సీసాల ఉత్పత్తిదారులు, సప్లయిదారులు.

గోళీసోడా, క్రౌన్‌కార్క్, లిక్కర్, మిల్కుసీసాలు. అరేక్ సీసాలు వగైరా వగైరా.

హైదరాబాద్
తంతి : MALXMIGLAS
టెలెక్స్ : MSGLAS : 015-385
టెలిఫోన్ : B. M. 261534
Sales | 260223 261732
Gate : 261731

బొంబాయి
డాక్టర్ ఇ. మోసెస్ రోడ్, జాకబ్‌సర్కిల్, బొంబాయి-11బిసి.
తంతి : RACEVIEW
టెలెక్స్: 011—3085
టెలిఫోన్ : 373424—6

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...

అందుకే
ఏరెస్ ఎగ్రామిన్

ఫిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారంమీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రామిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారతదేశపు మొట్టమొదటి ఫిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రామిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రా-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రామిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రామిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

ఇంకా వివరాలకు వ్రాయండి:
ఏరెస్ ఎగ్రా-కెమికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ నం. 9417, బొంబాయి 400 039

Grantham TL

శ్రీలలితామూవీస్ దాసరినారాయణరావు

ఐదెకరాల న్యాయం

జి.జగదీశ్‌చంద్రప్రసాద్.. అక్షయార్జున కథనం

"ఎండయినా, వానయినా, గాలి అయినా, తుఫాను అయినా నిబ్బరంగా నిలుస్తుంది చెట్టు "కష్టమైన, సుఖమైనా, అవమానమైన, అపనిందైనా భరిస్తుంది ఆడది

JAGAPATHI

తెలుగుచలన చిత్ర చరిత్రలో ఆరోగ్యకరమైన మార్పు!

కథ, మాటలు: బి.యస్.రాజు
పాటలు: జి.కె.మూర్తి, జె.వెంకటార్య, కె.వి.చలం, యం.గురుమూర్తి.
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: జి.యస్.నారాయణ
ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్
సంగీతం: యం.బి.శ్రీనివాస్
నిర్మాత: లక్ష్మణ్ గోయల్
ఉదయమే బిడుకులు (కలర్)
లక్ష్మీ పిక్చర్స్
12-8-77..... నుండి విజయవాడ....శ్రీకనకదుర్గాలో చూడండి!.....



విజయధంకా మ్రోగిస్తున్నాడు!
విజయవాడ. రాంగోపాల్
గుంటూరు హరిహరమహల్

నేడే అర్ధశత దినోత్సవం!

50 రోజు

వారానికి 2,3 చిత్రాలు విడుదలయ్యే ఈ రోజుల్లో మా 'శ్రీమంతుడు' అర్ధశతదినోత్సవం కొందరికి ఆశ్చర్యం కలిగించినా పరిశ్రమకు శుభదాయకం! మాకు ఆనందదాయకం! ఈ సందర్భంలో నాయకీ నాయకులకు దర్శక నిర్మాతలకు ఈ విజయానికి కారకులైన ప్రేక్షకులకు వందరోతారలు! మరెందరో సాంకేతిక నిపుణులు!! అందరికీ మా అభినందనలు!

భాగ్యలక్ష్మీ ఫిలింస్
విజయవాడ-3
RADHIKA

గుంటూరు జిల్లా: శ్రీభాగ్యలక్ష్మీ ఫిలింస్: విజయవాడ., పైజాం: గీతాఫిలింస్., పశ్చిమగోదావరిజిల్లా: గీతాఫిలిం డిస్ట్రిబ్యూటర్స్. (పాలకొల్లు).
పెదూరు: మంజునాథ్ కంబైన్స్